## సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్

**●ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి**

నారాయణపేట, నవంబర్ 24: దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 16వ వార్డులో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతూ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మాదిరి ఈవీఎంను చూయిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలందరికి తెలుసన్నారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణం ప్రగతి పథంలో ముందుకు వెలుతుందన్నారు. రూ.కోట్ల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించి, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో పట్టణం దూసుకుపోతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్ రాజేశ్వరీ తదతరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో ప్రచారం చేస్తున్న స్వాతి రెడ్డి

## ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

నారాయణపేట టౌన్, నవంబర్ 24: నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు బీపీ చౌహాన్ అన్నారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల కమీషన్ నుండి సీనియర్ ఎన్నికల కమీషనర్ నితీష్ వ్యాస్ నియోజకవర్గాలలో నియమితులైన పరిశీలకులతో నిర్వహించిన వీసీలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీవో, ఏపీవో, ఓపీవోలకు శిక్షణ పూర్తి చేశామన్నారు. రెండు నియోజకవర్గాలలో ఈవీఎం కమీషనింగ్ చేశామని, 92 శాతం వరకు ఓటర్ స్లిప్పుల పంపిణీ జరిగిందన్నారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని, మోడల్ ఆఫ్ కండక్ట్ కింద 14 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయన్నారు. స్మోక్ డిటెక్టర్‌లను అందుబాటులోకి తెచ్చామని, 1950, కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు.

పోలీస్ పరిశీలకులు బీఎస్ ధ్రువ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 6 కేంద్ర సాయుధ బలగాలు, 3 ప్లర్టూన్‌ల టీఎస్ఎస్‌పీలు వచ్చా యన్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యయ పరిశీలకులు అభిషేక్ దేవల్ మాట్లాడుతూ కంట్రోల్ రూం ద్వారా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీలపై పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఐటీ, ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం, నగదు సరఫరాపై నిఘా ఉంచామన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా నియోజకవర్గాలలో అన్ని బృందాలు పని చేస్తున్నాయన్నారు.

## మద్యం పట్టివేత

నారాయణపేట టౌన్, నవంబర్ 24:అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ధన్వాడ మండలం కేంద్రం నుండి కొండాపూర్‌కు వెళ్లే రహదారిలో ఎక్సైజ్ అధికారులు వాహణాల తనిఖీ చేపట్టి బైక్‌పై తరలిస్తున్న 21.5లీటర్ల మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కవిత తెలిపారు. బైక్‌ను సీజ్ చేసి కొల్లంపల్లి గ్రామానికి చెందిన చిత్తనూరు కురిమిరెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ఎక్సైజ్ నోడల్ ఆఫీసర్ సుధాకర్, ఎస్సై వహీద్, సందీప్ తదితరులు తనిఖీలో పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు.

## అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), జనవరి 24 : అడ్డాకులలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా 445 మద్యం సీసాలు పట్టుబడినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. అడ్డాకుల మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంతో బొలేరో వాహనంను తనిఖీ చేయగా అందులో మద్యం సీసీలును అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు, అందులో 355 ఐబీ క్వార్టర్లు, 90 రాయల్ స్టాగ్ క్వార్టర్లు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 80 లీటర్ల మద్యం ఉంటుందని, వాటి విలువ మొత్తం రూ. 88 వేలు ఉంటుందని చెప్పారు. ఆ మద్యం సీసాలతో పాటు వాహనాన్నీ సిజ్ చేసినట్లు తెలిపారు. మద్యం తరలిస్తున్న బోలేరో వాహన డ్రైవర్ కాశన్న, మూసాపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# శక్తివంచన లేకుండా కృషి చేయాలి

**● ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి**



ధన్వాడ మండలం తోళ్లగుట్టతండాలో మట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి


నారాయణపేట, నవంబర్ 24: ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామానికి చెందిన 30 మంది గొల్లకురుమ సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెబుతూ మోసపూరిత హామిలు గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమమే ధ్యేయం



బీఆర్ఎస్‌లో చేరినవారితో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

ధన్వాడ, నవంబర్ 24: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మారుముల గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిందని,గిరిజనుల సంక్షేమమే తమ ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తోళ్లగుట్ట తండా, దుడుగు తండా, బుడ్డమ ర్రితండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ తమ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత మారుముల గిరిజన తండాల అభివృద్ధికై బీటీ రోడ్డుల, సీసీ రోడ్లు వెయించడం జరిగిందని, గతంలో ఉన్న ప్రభుత్వాలు గిరిజనులను ఓటుబ్యాంక్‌గా వాడుకున్నారని అన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం ఆసార, కళ్యాణలక్ష్మీ,తదితర సంక్షేమ పథకలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యే గెలిపిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనుల సంక్షేమానికి మరింత కృషి చెస్తామని, గిరిజనులకు కేసీఆర్ బీమా పథకం వర్తింపచేస్తామని, గిరిజన బంధు ద్వారా గిరిజనులకు ఆర్థిక అవలంభన కల్లిస్తామని అన్నారు. ప్రతి పక్ష పార్టీ మాయ మటాలు నమ్మకుండ చేసిన అభివృద్ధిని చుసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈకార్యాక్రమంలో జడ్పీటీసీ విమాలదేవి,జడ్పీ కోఆప్షన్ సభ్యులు వాహిద్,మండల పార్టీ అద్యక్షులు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ సుధీర్‌కుమార్ గౌడ్, మురళిధర్ గౌడ్, నాగిరెడ్డి, గౌని శ్రీనివా సులు, సచిన్, సునిల్‌రెడ్డి, భీంరెడ్డి, బగవం త్‌రెడ్డి, గోపాల్ నాయక్, పూర్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నారాయణపేట టౌన్, నవంబర్ 24: పట్టణంలోని 2, 5, 6, 7, 8, 9, 11, 12, 13, 15, 18 తదితర వార్డులలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం విస్తృతంగా చేపట్టారు. ఆయా వార్డులలోని గడపగడపకు, కిరాణం దుకాణాల దగ్గరకు వెళ్ళి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని, మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. మాదిరి ఈవీఎంను చూయిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని గెలిపించుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు గురులింగం, అనిత, నాయకులు శివరాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, వెంకట్రాములు, బుల్లెట్‌రాజు, సుభాశ్, జగదీశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్,నవంబర్24ః పేట మండల పరిధిలోని జాజాపూర్, అంత్వార్,బోయిన్‌పల్లి, బోయిన్‌పల్లి తండా, జిలాల్‌పూర్, చిన్నజట్రం, భైరం కొండ, శేర్నపల్లి, సింగారం,బండగొండ,అప్పక్‌పల్లి తో పాటు తదితర గ్రామాలలో శక్రవారం బిఆర్ఎస్ నాయకుల ఇంటిటి ప్రచారం ముమ్మరంగ కొనసాగింది. పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచా రం చేశారు,ప్రభుత్వం చేపట్టిన వివిధ రకాల సంక్షేమ పథకాలను వివరిస్తూ మాడల్ ఓటింగ్ యంత్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి గుర్తును,సీరియల్ నెంబర్‌ను చూయిస్తూ ముమ్మర ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టి అద్యక్షులు అలీశేర్ నాయకులు అశోక్,వెంకటేష్, జావిద్, రాములు, రాఘవేంద్ర, నసీర్,హన్మంతు, గుండప్ప, రవినాయక్, కిష్టప్ప, పాల్గోన్నారు.

### ధన్వాడలో..

ధన్వాడ, నవంబర్ 24: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి చెస్తున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయంమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని గోటూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అలాగే మండలంలోని యంనోనిపల్లీ ,కిష్టాపూర్, గ్రామంల్లో కూడ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి ఎస్.ఆర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పోందుపర్చిన మ్యానిఫెస్టోపై ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వమించారు.ఈకార్యాక్రమంలో ఎంపీటీసీ కొండమ్మ,బాల్‌రాజ్, రామ్‌కిషన్‌గౌడ్,మాజీ సర్పంచ్ ప్రభాకర్,దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్, నవంబర్ 24: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తు నారాయణ పేట ఎమ్మెల్యేగా ముచ్చటగా ముడోసారి ఎస్.ఆర్ రెడ్డిని భారీ మోజార్టీతో గెలి పిద్దాంమని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్.ఆర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అమే మాట్లాడుతూ మరికల్ మండల అభివృద్ధికి కృషి చెసిన ఎస్.ఆర్ రెడ్డిని మరువకూడదని, మరో సారీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటింకి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రజలు ఎస్.ఆర్ రెడ్డి వైపే ఉన్నారని అన్నారు. అలాగే మండలంలో వివిధ గ్రామల్లో కుడ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం వివిధ గ్రామాల నుండి నారాయణ పేటకు ఎమ్మెల్యేకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈకార్యాక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ కస్పే గోవర్ధన్, ఎంపీటీసీలు గోపాల్, సూజాత, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, నాయకులు రాజేశ్, కొండారెడ్డి, జగదీశ్,ఎల్.రాములు, రామస్వామి,గూప నర్సిములు ,కస్పే లక్ష్మయ్య, సుధకార్ గౌడ్ , రాజేందర్ రెడ్డి, గాదం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు